## నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

కలి(మి)కాలమంట కలికాలమును గాదు
ధనముకొరకు మనిషి దానవుడిగ
కానిపనులు జేసి కాసులు జమచేసి
కాచుగొనగ తాను కష్టపడియె

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 187 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 17-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




# బీసీ రిజర్వేషన్ల పిటిషన్ డిస్మిస్

## హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట
- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

న్యూఢిల్లీ

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక

-మిగతా 2 లో






### రష్యా నుంచి ఇక భారత్

# చమురు కొనదు

- మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు
- మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు.

-మిగతా 2 లో




## జీఎస్టీ సంస్కరణలతో

# పేదలకు మేలు

### గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

కర్నూలు,

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన

-మిగతా 2 లో





# చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం

- ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
- వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్
- వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?
- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సీపీ సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్,

వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి.

-మిగతా 2 లో

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

- పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం
- ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్

-మిగతా 2 లో



### శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను

# దర్శించుకున్న మోడీ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వాదించిన పండితులు

న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును

-మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లపై

# వెనక్కి తగ్గేది లేదు

### స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత


- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సీఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు...
- హాజరు కాని కొండా సురేఖ

హైదరాబాద్,

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో

-మిగతా 2 లో





# గుజరాత్ మంత్రులు సంచలన నిర్ణయం

- కేబినేట్ మొత్తం రాజీనామా
- నేడు కొత్త కేబినేట్ ప్రమాణం

అహ్మదాబాద్,

గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. గుజరాత్ కేబినెట్‌లోని మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. సీఎం భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16మంది మంత్రులంతా తమ పదవులకు గుడ్ బై చెప్పారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించడంతో మంత్రులంతా రాజీనామా చేయాల్సి వచ్చింది. శుక్రవారం కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం

-మిగతా 2 లో

# మహేశ్ గౌడ్, మీనాక్షిలతో సురేఖ భేటీ

- నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా
- పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

హైదరాబాద్,

తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. నా సమస్య పరిష్కరించేం దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద

-మిగతా 2 లో



# బీసీ రిజర్వేషన్ల పిటిషన్ డిస్మిస్

(మొదటి తరువాయి)

ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ



వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి

# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

(మొదటి తరువాయి)

ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు



తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు..

ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి తరువాయి)

ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలుచేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# గుజరాత్ మంత్రులు సంచలన నిర్ణయం

(మొదటి తరువాయి)

మధ్యాహ్నం 12:39 గంటలకు విస్తరించనున్నారు' అని వెల్లడిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంత్రివర్గ విస్తరణలో భాగంగా సగం మంది వరకూ పాత మంత్రులే ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే 10 మంది వరకూ కొత్త వారిని మంత్రులుగా తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ధర్మేంద్ర సిన్హ్, రిషికేశ్ పటేల్, ముఖేష్ పటేల్, భూపేంద్రసింగ్ చుడాసమా తిరిగి తమ మంత్రి పదవులను దక్కించుకునే అవకాశం ఉందని.. అలాగే కనుభాయ్ దేశాయ్, రాఘవ్జీ పటేల్, కున్వర్జీ బవలియా, మురుభాయి బెరా స్థానంలో కొత్త వారిని తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు



వినిపిస్తున్నాయి. కాగా, ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో సీఎం పటేల్ సహా 17మంది మంత్రులు ఉన్నారు. ఎనిమిది మంది క్యాబినెట్ స్థాయి మంత్రులు కాగా.. మిగతా వారు సహాయ మంత్రులుగా ఉన్నారు. గుజరాత్ అసెంబ్లీలో మె?త్తం 182 మంది సభ్యులు ఉన్నారు. ఈ 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో 27 మంది లేదా మొత్తం సభలో 15శాతం మంది మంత్రులు ఉండొచ్చు. మరోవైపు నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరవుతారని భావిస్తున్నారు. ఈ మేరకు గురువారం నాటికి బీజేపీ ఎమ్మెల్యేలంతా గాంధీనగర్‌కు చేరుకోవాలని పార్టీ సైతం ఆదేశాలు జారీ చేసింది. అయితే, మంత్రి పదవులు ఎవరెవరికి దక్కుతాయనే అంశం ఇప్పుడు గుజరాత్ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## రష్యా నుంచి ఇక భారత్
# చమురు కొనదు

(మొదటి తరువాయి)

ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు

విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

# చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం

(మొదటి తరువాయి)

అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

(మొదటి తరువాయి)

చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను
# దర్శించుకున్న మోడీ

(మొదటి తరువాయి)

నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని

ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

# మహేశ్ గౌడ్, మీనాక్షిలతో సురేఖ భేటీ

(మొదటి తరువాయి)

పస్తావించినట్టు సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్లు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ. పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## 2025 అక్టోబర్ 17, శుక్రవారం ౹ తెలుగు పంచాంగం




మాసం -పక్షం
ఆశ్వయుజ మాసం
కృష్ణ పక్షం
తిథి
దశమి: అక్టోబర్ 16 ఉదయం 11:37
అక్టోబర్ 17 ఉదయం 10:57 వరకు
ఏకాదశి (పాపాంకుశ ఏకాదశి): అక్టోబర్
17 ఉదయం 10:57 అక్టోబర్ 18 ఉదయం 9:49 వరకు
నక్షత్రం
ఆశ్లేష: అక్టోబర్ 16 మధ్యాహ్నం 1:13 అక్టోబర్ 17 సాయంత్రం 5:48 వరకు
మఖ: అక్టోబర్ 17 సాయంత్రం 5:48 అక్టోబర్ 18 సాయంత్రం 8:04 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:40 - 5:25
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:39 - 12:24
అమృతకాలం: రాత్రి 9:43 - 11:18
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:35 - 12:03
యమగండం: మధ్యాహ్నం 3:00 -4:28
దుర్ముహూర్తం: ఉదయం 8:18 - 9:06,
మధ్యాహ్నం 12:23 - 1:11
వర్జ్యం: రాత్రి 8:36 - 10:16

# ఆధార్ విధానం ప్రజలపై యాంత్రిక యాతన







ప్రజాస్వామ్య సంస్కృతిలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సేవ చేయాల్సినసారి, తాము రూపొందిస్తున్న విధానాలు ప్రజలనే బాధపెట్టడం అనవసరం. ఆధార్ సర్వీసు ౹ దేశీయంగా ఒక నిర్దిష్ట సేవగా ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం అది అనేక గ్రామీణ ప్రజల జీవితాల్లో ఒక నిరంతర వేదనగా మారింది. ఇది సాంకేతిక లోపమే గాకుండా, పాలన వైఫల్యం కూడా. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి తక్కువతరమ్కైన వివరాల్లో ఒక అక్షరం తప్పు కారణంగా నెలల తరబడి అసౌకర్యాలు ఎదురవుతున్న ఆరోపణలు వస్తున్నాయి. ఇతి చిన్న పొరపాటు ఎందుకు అంత పెద్ద బాధగా చూస్తోంది అంటే, ఒకవేళ సాఫ్ట్వేర్ లేదా ప్రక్రియలో లోపం ఉంటే అదే ప్రభావాన్ని పంచే విధంగా నిపుణుల సంక్లిష్టత రహితంగా అమలవుతోంది. ఆధార్ కేంద్రాల్లో సరైన సూచనలు, భాషా సహాయం, బోర్డులు లేకపోవడం, ఒకే సేవా కోసం పలు కేంద్రాల మధ్య పర్యటన చేయాల్సి రావడం ౹ ఇవన్నీ ప్రజలను ఆరేసే ప్రధాన కారణాలు.కేంద్రాల్ని వీచకంగా విమర్శించడం కాదుబీ దాని పాలనను పునఃవిచారం చేయాలని కోరుకుంటున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు, మహిళలు, మొగ్గచూపు వారు అధిక బాధలు భోగిస్తున్నారు. చిన్న పొరపాట్ల వలన విద్యార్థులు పరీక్షల కోసం అప్లికేషన్లు సమర్పించలేకపోవడం వంటి సంఘటనలు అత్యంత హాని చేకూరుస్తున్నాయి ౹ రాష్ట్ర స్థాయిలో దీన్ని ఆమోదించదగిన విషయం కాదు. ప్రభుత్వం మూడు ముఖ్య చర్యలు తక్షణమే చేపట్టాలి: మొదటగా, ఆధార్ మార్పుల కోసం ఒకే గేట్వే సరిచేసి, స్థానిక భాషలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించడం. రెండవది, ప్రతి వార్డు లేదా గ్రామంలో నెలనెలా మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేయడం. ఇలాంటి క్యాంపులలో ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తప్పుల వల్ల బాధపడుతున్న వారికి ప్రత్యక్ష సాయం చేయాలి. మూడవది, ఆధార్ సెంటర్ల మౌలిక సదుపాయాలపై రాష్ట్రం గట్టి మార్గదర్శకాలు అమలు చేయాలి ౹ చల్లని నీరు, కుర్చీలు, వృద్ధుల కోసం ప్రాధాన్య సీట్లు ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం గొప్ప శక్తి కలిగి ఉంటుందిబీ అదే శక్తి ప్రజల బంధువులుగా మారితే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఆధార్ వంటి జాతీయ ప్రాజెక్టులు రాజకీయ ఆవేదనలనూ, సాంకేతిక సమస్యలనూ మించిపోయి ప్రజల అనుభవాన్ని సులభతరం చేయాలి. కాని ప్రస్తుతం జరుగుతున్న దారుణం ౹ ప్రజలకు సమయానికితనం లేకుండా, వారిని పలు కేంద్రాల్లో తిప్పి తిరగదింపుతున్న విధానం ౹ ఆ అసంపూర్ణతకు నిదర్శనం. విషయంలో ప్రత్యేక ప్రాధాన్యంగా తీసుకోవలసిన విషయం: 18 సంవత్సరాల క్రింద ఉన్న విద్యార్థుల హక్కులను రక్షించడం. విద్యార్థులు తమ విద్య కోసం సమయాన్ని, ధైర్యాన్ని కోల్పోడం అన్యాయం. అధికారులతో సంబంధం లేకుండా, విద్యార్థత కోసం అవసరమైన ఆధార్ సమాచారాలు సులభంగా సరిచేయదగిన ప్రత్యేక వీధులను ప్రభుత్వం రూపొందించాలి. ఇందు ద్వారా రైతు, కార్మిక, నిరుద్యోగ, సమస్యలు ఎదుర్కొనే ప్రతి వ్యక్తికి తక్షణ ఉపశమనమును సాధించవచ్చు. నిత్యం మార్చబడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల సంక్షమతకు ఉపయోగించాలి. సర్కారును మేం పిలవాలనుకుంటున్నాం ౹ ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను ఒప్పుకోండి, అవి ప్రజలపై భారం కావద్దని నిర్దేశించండి. జిల్లా అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచన: ఆధార్ సెంటర్లను పరిశీలించి, ప్రజల అనుభవాలను రికార్డ్ చేసి, నివారణ చర్యలను వెంటనే అమలు చేయండి.

గంగవరం రామకృష్ణారెడ్డి
కాంటెస్ట్ ఎమ్మెల్యే
వనపర్తి నియోజకవర్గం



# తెలంగాణ బంద్ కు పూర్తి మద్దతు

-మండల సగర సంఘం అధ్యక్షులు వావిలాల సురేష్



**కల్వకుర్తి, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కొరకై ఈ నెల 18 న బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన తెలంగాణ బంద్ కు పూర్తి మద్దతు తెలియజేస్తునట్టు కల్వకుర్తి మండల సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులు వావిలాల సురేష్ ఒక ప్రకటన లో తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం పిలుపు మేరకు కల్వకుర్తి మండల పరిధిలోని ప్రతి సగరుడు తెలంగాణ బంద్ లో పాల్గొనాలి అని అన్నారు బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్ల బంద్‌కు ముదిరాజ్ సంఘం మద్దతు




**పెద్దపల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు పెద్దపల్లి జిల్లా తెలంగాణ ముదిరాజ్ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ముదిరాజ్ కుల బాంధవులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పిడుగు కృష్ణ పిలుపునిచ్చారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, జీవో నెంబర్ 9ను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే రావడం, బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీసీల జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, చట్టసభల్లోనూ జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు.బీసీ నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన పరిస్థితులు రావొచ్చని, తెలంగాణ సాధన ఉద్యమంలా బీసీ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. బంద్ విజయవంతం చేయడంలో బహుజనులు భాగస్వాములు కావాలని కోరారు. కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తోట రాజ్ కుమార్, తాటికొండ శంకర్, మచ్చగిరి రాము, కొయ్యడ సతీష్ యాదవ్, చిందం తిరుపతి, బొమ్మగాని అనిల్ గౌడ్, వెంగలి రాజయ్య, పోలుదాసరి సాయికుమార్, మానక ఓదెలు, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగు బిల్లుల విడుదలకు సిఫారసు చేయండి

సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కద్దాల్, అక్టోబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను ఇప్పించే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర పోలీసు కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి విజ్ఞాపన చేశారు. గ్రామాలలో సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని డీజీపీకి వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని డీజీపికి వివరించినట్లు తెలిపారు. పెండింగు బిల్లుల విడుదలకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు పత్యా నాయక్, ముథోల్ మాజీ సర్పంచ్ రాజేందర్, వరికుప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

పాల్గొన్న టీపీసీసీ అభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్




**కద్దాల్, అక్టోబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : ఏఐసీసీ ఆదేశాల మేరకు బీజేపీ పార్టీ ఓట్ చోర్ అవినీతిని బహిర్గతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం కద్దాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయం దగ్గర ఓట్ చోరీ పై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ లో భాగంగా పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల పరిశీలన కోసం ఫోటోలతో కూడిన మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను అందుబాటులో ఉంచాలని ప్రతి ఎన్నికల ముందు తొలిగింపు చేర్పుల జాబితాను ఫోటోలతో సహా బహిరంగ పర్చాలన్నారు. పేర్లను తప్పుగా తొలిగించినట్టు అయితే అందుబాటులో ఉన్న పిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలని, చివరి నిమిషం లో పేర్లు జోడించడం లేదా తొలగించడం అనే ప్రక్రియను అపి వేసి స్పష్టమైన కట్ అఫ్ తేదిని ముందుగానే ప్రకటించాలన్నారు. క్రమంబద్ధమైన ఓటర్లను అనిషివేతకు పాల్పడిన అధికారులు, ఎజెంట్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే డిమాడ్ల తో 5 కోట్ల మంది తో సంతకాలు సేకరించి కేంద్ర ఎన్నికల కమిషన్ ను ముట్టడిస్తామని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యం లో దొంగ ఓట్ల తో గెలిచి కుర్చీ దొంగతనం చేయడం సిగ్గు చేటు అని ప్రజాసామ్యాలు అందరూ ఏకం అయ్యి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవహర్ లాల్ నాయక్, హిరాసింగ్ నాయక్, స్టాలిన్ కిషన్, తులసిరామ్ నాయక్,చిల్లి శంకర్, రాము నాయక్,సుధీర్ గోపి జగన్ రమేష్ నరేష్ చిన్న అమర్ సింగ్,సాయి,మోత్య, రాజు, చాత్య, మల్లేష్, కంశ, శంకర్ చందర్, శీను, పాండు, చిన్న, బుజ్జి, కమ్లి, నీల, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలపై విద్యార్థి సంఘం ఆగ్రహం

## –శివరాంపల్లి బీసీ హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి – మానాజిపేట్ రమేష్ గౌడ్

**శివరాంపల్లి, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న బీసీ హాస్టల్‌లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో మౌలిక వసతుల లేకపోవడం, ఆహారంలో నాణ్యతా లోపాలు, నిర్వాహకుల నిర్లక్ష్యం వంటి అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం "ఏకలవ్య స్కూల్" పేరుతో నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందిస్తామని చెబుతున్నా, హాస్టల్‌లో విద్యార్థుల కడుపులు నింపే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమన్నారు. మెనూ ప్రకారం ఇవ్వాల్సిన గుడ్డు, రాగి జావ, మజ్జిగ వంటి ఆహార పదార్థాలు



అందకపోవడం, ఒక్కో విద్యార్థికి 100 గ్రాముల చికెన్ ఇవ్వాల్సిన చోట కేవలం 70 గ్రాముల చికెన్ మాత్రమే వడ్డించడం తీవ్రంగా ఖండనీయమన్నారు. హాస్టల్ పరిస్థితులను విద్యార్థి సంఘం నాయకులు స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి, సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. వార్డెన్ వారానికి కేవలం రెండుసార్లు మాత్రమే హాస్టల్‌కు వచ్చి, విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘం 48 గంటల గడువు విధించింది. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసి, హాస్టల్ నిర్వహణను సక్రమంగా మార్చకపోతే, తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం తీవ్ర ఉద్యమానికి దిగుతుందని, విద్యార్థుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తామని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మణ్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ,అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో కొంతమేర పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ సూచించారు. రోడ్డు లెవెలింగ్ పనులను సక్రమంగా నిర్వహించి, వర్షపు నీరు నిలిచిపోవడం వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణం జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు కార్పొరేటర్ ని అభినందించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల కోసం పిఆర్టియు ఉద్యమ బాటలోకి





-డిసెంబర్ 9 లోపు వాగ్దానాలు నెరవేర్చకపోతే ఉద్యమం
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**కరీంనగర్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ౹ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 100 రోజులలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, ఇప్పటివరకు జీతాల చెల్లింపును తప్ప ఏ సమస్యకూ పూర్తి పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావలసిన ప్రయోజనాలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం, కొంతమంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకోవడం బాధాకరమన్నారు. 30 సంవత్సరాల సేవ అనంతరం కూడా తమ కష్టార్జిత సొమ్మును పొందలేకపోవడం ఉద్యోగుల హక్కులపై దాడిగా అభివర్ణించారు. డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే, పిఆర్టియు ఉద్యమ కార్యాచరణ చేపడుతుందని, ఇతర సంఘాలు ముందుకు రాకపోయినా పిఆర్టియు ఒంటరిగా ఉద్యమ బాటలో పయనిస్తుందని స్పష్టం చేశారు. గతంలో పిఆర్టియు ఆధ్వర్యంలో అనేక జీవోలు తెచ్చి ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపిన విషయాన్ని గుర్తుచేశారు. తన జెండా, ఎజెండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమేనని, ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయనని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సీనియర్లను మండల విద్యాధికారులుగా నియమించే ఉత్తర్వులు త్వరలో వెలువడతాయని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు అయిలేని కరుణాకర్ రెడ్డి స్వాగతోపన్యాసంలో రాష్ట్ర నాయకులు, 16 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్ రెడ్డి 28 పేజీల నివేదికలో సంవత్సర కాలంలో జరిగిన ప్రాతినిధ్యాలు, సమస్యల సాధనలు, పర్యటనలు, ఆర్థిక నివేదికను సమర్పించారు. పిఆర్టియు ప్రాతినిధ్యంతో 21 గ్రామాలకు 17 శాతం హెచ్ఆర్ఏ సాధించడాన్ని వివరించి, సహకరించిన అన్ని శాఖలకు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక నివేదికను సభాముఖంగా ముక్తకంఠంతో ఆమోదించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వందమంది ఉపాధ్యాయులను జిల్లా శాఖ తరపున ఘనంగా సన్మానించారు. సర్వసభ్య సమావేశానికి 500 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మర్రి జయపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, తిరుపతిరెడ్డి, జమీల్, దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పరకామణి సేవలో షాద్‌నగర్ యోగా గ్రూప్ సభ్యులు



**షాద్‌నగర్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తిరుమలలో స్వామివారి పరకామణి సేవలో షాద్‌నగర్‌కు చెందిన యోగా గ్రూప్ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నీల రవీందర్, యోగా సభ్యులు సోమ శ్రీనివాస్, రేజింతల రవికుమార్, గుంత సత్యనారాయణ, మంచిని రవి, శివ కరుణాకర్ తదితరులు పాల్గొని స్వామివారి సేవలో తమ భాగస్వామ్యాన్ని అందించారు. పరకామణి సేవలో పాల్గొనడం తమకు ఆధ్యాత్మికంగా ఎంతో సంతృప్తిని కలిగించిందని సభ్యులు తెలిపారు. తిరుమల దేవస్థానంలో నిర్వహించే ఈ పవిత్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అమలులో రెండో స్థానంలో నల్గొండ జిల్లా

-జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్
-గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి రాజ్ కుమార్‌కు ల్యాప్‌టాప్, ప్రశంసా పత్రం బహూకరణ

**నల్గొండ, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, నిర్మాణ పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి రాజ్ కుమార్‌ను అభినందిస్తూ, ల్యాప్‌టాప్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని బహూకరించారు. నల్గొండ జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల



పథకం కింద మొత్తం 19,625 గృహాలు కేటాయించగా, వాటిలో 17,247 గృహాలు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 13,581 గృహాలు గ్రౌండ్ కాగా, 10,116 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిలో కొన్ని పూర్తయ్యాయి. ఒక్క సెప్టెంబర్ నెలలోనే 5,919 గృహాలు గ్రౌండ్ కావడం విశేషం. అలాగే సెప్టెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 80 కోట్ల రూపాయల చెల్లింపులు జరగడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమీక్షలో గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే, ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి, ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇండ్ల నిర్మాణం, చెల్లింపుల అంశాల్లో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా నిలిచింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి రాజ్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా భద్రతకు భరోసా షీ టీం: షీ టీం ఎస్ఐ గౌస్





**నల్లగొండ ,అక్టోబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ షీ టీం వారి అవగాహన కార్యక్రమం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల తిప్పర్తి నందు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీ టీం ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణకు గాను ప్రతి మండలంలో మండలానికి ఒక పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఈ షీ టీం అనేది ఎందుకు పెట్టవలసి వచ్చింది అంటే ఇప్పుడు ఉన్న పరిస్థితులు అమ్మాయిలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపుల సమస్యలు ఎవరికి చెప్పుకోలేకపోవడం అర్థం కాక, తల్లిదండ్రులకు చెపితే గొడవగా మారుతుందని భయం, సమాజానికి తెలిస్తే తప్పుగా భావిస్తారని భావన ,అలా అని వదిలి వెళ్ళొద్దని వెంటపడే ఆకతాయిలు ,ఇలాంటి సమస్యలతోటి సతమతమవుతూ ఎంతోమంది అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మన తెలంగాణ "పోలీస్ ఫర్ యు విత్ యు" అనే నినాదం 2014 అక్టోబర్ 24వ తేదీన మొట్టమొదటిసారిగా హైదరాబాద్ లో షీ టీం ఏర్పాటు చేశారు అక్కడ మంచి స్పందన రావడం వల్ల ఇది అన్ని జిల్లాల్లో అవసరమని భావించి 2015 ఏప్రిల్ ఒకటి రోజున అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారు ఇందులో భాగంగానే మన నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేశారు మా షీ టీం ఆఫీస్ నలగొండ ప్రకాశం బజార్ లో ఉన్నది మీకు ఎవరైనా ఎప్పుడైనా లైంగిక వేధింపుల సమస్యలకు గురి చేసినా మాకు ఫిర్యాదు చేయవచ్చు మీరు ఇచ్చిన ఫిర్యాదు పై మూడు నుండి ఐదు రోజుల్లో పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ అపర్ణ ,షీ టీం ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలకపల్లి పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్

**తెలకపల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జడ్పీహెచ్ఎస్ తెలకపల్లి పాఠశాలను కలెక్టర్ గురువారం ఉదయం 11:30 గంటలకు ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సంవత్సరం ఫలితాలు మెరుగ్గా రావాలన్న లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. పాఠశాలకు రాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. తర్వాత మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం





నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వంట మాతలకు సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాలపై తగిన సూచనలు చేశారు.



# జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన



**తిమ్మాపూర్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి ?19.51 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. గత పాలనలో రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తున్నదన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే చికిత్సలకు ఎల్వోసీ మంజూరు ద్వారా పేదలకు ఆర్థిక ఉపశమనం కలుగుతోందన్నారు. తిమ్మాపూర్ మండలానికి ఇప్పటివరకు 20 విడతలుగా 1364 మందికి ?3.50 కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బండారి రమేశ్, సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



**మానకొండూర్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౦ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం జరగకూడదని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణం ప్రారంభించని ఇళ్లను రద్దు చేసి అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేదని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సామంతుల శ్రీనివాస్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాద వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, బోళ్ల మురళీధర్, రామిడి తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రాకర్, కనకం కుమార్, గుజ్జ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 18న బిసి బంద్ విజయవంతం చేయాలి

**బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్.**



**దేవరకొండ,అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యతిరేకులపై నిరసనగా ఈ నెల 18న నిర్వహించే బీసీల బంద్ లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. దేవరకొండలోని ఐబి గెస్ట్ హౌస్ గురువారం ఆయన మాట్లాడుతూ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. తెలంగాణ బంద్ విద్యా, వ్యాపార, వాణిజ్య సం స్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురకారపు సత్యం గౌడ్, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సత్యం, యూత్ అధ్యక్షులు పోతురాజు ధనరాజ్ యాదవ, కొండమల్లేపల్లి యూత్ మండల అధ్యక్షులు కలగోని రమేష్ గౌడ్, కొప్పుల శివ, కుంభం సిద్ధూ, పచ్చిపాల మహేష్ యాదవ్, గోపి గౌడ్, సతీష్ స్వామి, కుంభం శేఖర్, కొండల్,గొడుగు శివ యాదవ్,ఉప్పునుంతల శివకృష్ణ యాదవ్,నేతల రాజు యాదవ్,శివ గౌడ్,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

- రైస్ మిల్లుల కేటాయింపు జరగాలి
- మద్దతు ధర చెల్లించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్



**నల్లగొండ, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నల్లగొండ మండలం రాములబండ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ౦ "ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని" అన్నారు.రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600 –1700 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, శ్రవణ, గోపాలు, వెంకన్న, మహిళలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించి మద్దతు ధర చెల్లించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి**



**తిప్పర్తి ,అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

గురువారం తిప్పర్తి మండలం దుప్పలపల్లి అంతయ్యగూడెం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని" అన్నారు.రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600–1700 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు.గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం నాయకులు భీమగాని గణేష్, దోంగరి వెంకన్న,పోకల శశిధర్,మైల సైదులు,వంగల యాదగిరి రెడ్డి, కన్నెబోయిన శంకర్, క్రిష్ణరెడ్డి, లింగయ్య, బిక్షం, వెంకన్న,కొండయ్య, శ్రీను,మల్లేష్, మహిళలు మరియు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వాయిదాపై బీఆర్ఎస్, బీజేపీ వైఖరిని ప్రశ్నించిన కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ
సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకురావాలన్న సంకల్పంతో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిందని తెలిపారు. ఈ ఆలోచనకు అనుగుణంగా, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, కులగణ ఆధారంగా ప్రత్యేక జీవో జారీ చేసి, శాసనసభ ఏకగ్రీవ తీర్మానం ద్వారా గవర్నర్‌కు ఆమోదం కోసం పంపినట్లు వివరించారు. అయితే, గవర్నర్‌ను కలిసి ఆమోదం కోసం కనీసం ఒత్తిడి చేయడంలో బీజేపీ నాయకులు విఫలమయ్యారని, ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ, బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు రాలేదని, న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేయలేదని విమర్శించారు. ఈ రెండు పార్టీల బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటన్నది ప్రజలకు స్పష్టమవుతోందన్నారు. బీసీ సంఘాలు కూడా ఈ పార్టీలను నిలదీయకుండా, తిరిగి కాంగ్రెస్ పార్టీనే విమర్శించడం సమంజసమా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో గ్రామాల్లో సమస్యలు పెరిగి, ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ఆశావాహులు ప్రజలతో మమేకమై తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, అయినప్పటికీ పార్టీ బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కృషి చేస్తోందన్నారు. కొంతమంది కాంగ్రెస్ నిజాయితీని ఎండగట్టే ప్రయత్నాలు చేయడం సరైనది కాదని, న్యాయస్థానంలో చట్టపరమైన సమస్యలు ఉన్నప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు హక్కులు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు సౌకర్యాలపై బీజేపీ వినతి



**అక్కన్నపేట, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వానాకాలం కోతల సీజన్ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలంటూ అక్కన్నపేట మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు బీజేపీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. 148 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా నేపథ్యంలో, ఐకెపి సెంటర్లు, సొసైటీలు ముందుగానే ఏర్పాటు చేయాలని, లారీల సౌకర్యం, బస్తాలు, సుతిలీలు, టెంట్లు, నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తూకం అక్రమాలు లేకుండా, రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ చేయాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఇప్పటికైనా బోనస్ చెల్లించాలని, అక్కన్నపేటలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కో కన్వీనర్ వేణుగోపాలరావు, కర్ణ కంటి నరేష్, చెరుకు సంపత్, సునావత్ మోహన్ నాయక్, భానోత్ రవీందర్, మేకల బాపూరావు, జన్నారపు కళ్యాన్, లావుడ్య రైనా నాయక్, సలేంద్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్




**హయత్‌నగర్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో "క్యాంపస్ ఎకో బజార్" నిర్వహించనున్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం లక్ష్యంగా పర్యావరణ అవగాహన కోసం విద్యార్థులచే తయారు చేసిన స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ బజార్‌లో సహజ ఆహార పదార్థాలు, మిల్లెట్ ఫుడ్స్, ఆరోగ్య జ్యూస్‌లు, చేనేత వస్తువులు, గ్రీన్ క్రాకర్స్, తెలంగాణ వంటకాలు, ఎకో బుక్ స్టాల్ తదితరాలు అందుబాటులో ఉంటాయని ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. యాదగిరి తెలిపారు. విద్యార్థుల్లో వ్యాపార నైపుణ్యాల పెంపుదలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నరసింహ, డాక్టర్ మధు, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ శశిధర్, శ్రీమతి రమాదేవి, డాక్టర్ దుర్గాప్రసాద్ తదితర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొననున్నారు.

## అక్టోబర్ 18 రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

**సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు.**



**దేవరకొండ అక్టోబర్ 16. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్డు నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు 500 మంది బీసీ సభ్యులతో భారీ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈ నెల 18న జరగబోయే రాష్ట్ర బందును స్వచ్ఛందంగా అందరూ జయప్రదం చేయాలని కోరారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన తరువాతే ఎలక్షన్స్ జరపాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిరసనలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి అయినా రిజర్వేషన్ సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు, ఎండి అబ్దుల్ కలామ్ , పత్లవత్ లక్ష్మణ్ నాయక్, లావుడి బాషా చౌహన్, డి శాంసన్, రెడ్డి యాదయ్య,బి శివ గౌడ్, పి కృష్ణమా చారి , శ్రీనివాస చారి , భానుచందర్ గౌడ్, కృష్ణ ప్రసాద్, వెంకటేశం , మోర వెంకట్ యాదవ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మహేశ్వరం జోన్ డీసీపీ



**మాడుగుల, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం జోన్ డీసీపీ మాడుగుల మండలంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, స్టేషన్ హౌస్ ఫైళ్లు, కేసుల దర్యాప్తు నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కార స్థితి, బీట్స్ రికార్డు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థలు, మహిళా భద్రతా చర్యలు, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. అలాగే సిబ్బంది క్రమశిక్షణ, వేషధారణ, హాజరు, ఆయుధాల సంరక్షణ, వాహనాల వినియోగం, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన సూచనలు అందించారు. పోలీసు సిబ్బందికి ప్రజల పట్ల సేవాభావంతో, నేర నిరోధక చర్యల బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సమయానికి పరిష్కరించడంతో పాటు, మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పనితీరు, క్రైమ్ స్థితిగతులు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు, ప్రజా అవగాహన చర్యలు, నూతన చర్యల అమలు వంటి అంశాలను వివరించారు. తనిఖీ అనంతరం సిబ్బంది కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రోత్సహించారు. మాడుగుల మండల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన పాల్గొన్న ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**





**దేవరకొండ,అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ ఓవాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభంచారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని లక్ష్యంతోనే మోడల్ స్కూల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో కార్పొరేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు.
ఆర్వో వాటర్ ప్లాంట్ ను సహకరించిన శ్రీను నాయక్ ని శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల పాఠశాలలో రెడ్ డే, వాటర్ ప్లాంట్ ప్రారంభం



**మంచాల, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంచాల ప్రాథమిక పాఠశాలలో గురువారం రెడ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, వీడియో ప్రొజెక్టర్‌ను ఎంఈఓ రాందాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుబియాన, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఇన్చార్జి హెచ్ఎం సలీం ఖాన్, తుల్జారాం, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హెచ్ఎం ఝాన్సీ, సీఆర్పీలు, ఉపాధ్యాయులు సుమలత, దివ్య, సాయికుమార్, యాదయ్య, గీత తదితరులు పాల్గొన్నారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు అశ్వల బాలరాజు కూడా హాజరయ్యారు.

## తపస్ సంఘంలో చేరిన కాలే శ్రీశైలం




**మంచాల, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల గ్రామానికి చెందిన కాలే శ్రీశైలం, శేర్లింగంపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన తపస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు కోట్ల కాశిరావు, పూజరి రమేశ్, ఘనపురం సురదీర్ ఆధ్వర్యంలో తపస్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, మన్నెంకొండ, జిల్లా మండల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, అంజన్ రెడ్డి, జగదీశ్వర్, రమేష్, నాగయ్య, బాపురెడ్డి, శంకర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి కవ్వగూడెం శ్రీనివాస్, మంచాల మండల అధ్యక్షుడు రావుల శివకుమార్ పాల్గొన్నారు. తపస్ బృందం శ్రీశైలానికి డైరీ అందజేసి స్వాగతం పలికింది. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీశైలం తెలిపారు.

## బీసీలకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం



**మంచాల, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్, బీసీ సంఘం నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అశ్వాల బాలరాజ్, రజక సంఘం ఉపాధ్యక్షుడు మొగిలి శ్రీశైలం, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఇంచార్జ్ కడారి లింగ మహేష్, బీసీ జేఏసీ నాయకుడు మొగిలి మహేష్, రైతు సంఘం నాయకులు చిందాం శ్రీశైలం, కార్యదర్శి చందం భిక్షపతి, బీసీ నాయకుడు కొట్టం సత్యం పాల్గొన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు బీసీ సంఘాలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మంచాల మండల మాజీ ఎంపీపీ కుర్ర శ్రీనివాస్ నాయక్, లోయపల్లి మాజీ సర్పంచ్ మోతి రామ్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల బోనస్ ఇవ్వాలని బీజేపీ డిమాండ్



**హుస్నాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సన్న వడ్లు సాగు చేసిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన క్వింటాల్‌కు ?500 బోనస్ ఇప్పటివరకు ఇవ్వకపోవడం పట్ల బీజేపీ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది. ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం రైతులను తీవ్రంగా నిరాశకు గురి చేసిందన్నారు. సన్న వడ్లు సాగు చేయడం వల్ల అధిక వ్యయాలు భరించాల్సి వస్తున్నా, బోనస్ అందక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే బోనస్ విడుదల చేయాలని, కనీసం వచ్చే పంటకు అయినా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీ అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు బీజేపీ హెచ్చరించింది.

# కడ్తాల్ మండల కేంద్రంలో 18న బీసీ సంఘాల బంద్ పిలుపు



**కడ్తాల్ అక్టోబర్ 16( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్,బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్లను హైకోర్టు నిలిపివేయడం బీసీ వర్గాలపై తీవ్రమైన ద్రోహం అని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను హరించే ఈ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అపీల్ వేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గాలు ఈ రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో, రాజకీయ,సామాజిక రంగాల్లో అగ్రగామిగా ఉన్నా సరైన గుర్తింపు ఇప్పటికీ దక్కడం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రిజర్వేషన్లను తగ్గించడం బీసీ సమాజాన్ని వెనక్కు నెట్టే కుట్ర అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలకు మద్దతుగా ఈ నెల 18వ తేదీన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని కడ్తాల్ మండలంలోని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. బీసీల హక్కులను కాపాడటానికి అన్ని బీసీ సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంస్థలు,రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు బీసీల మనోభావాలను గౌరవించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెం. 9నీ 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే బీసీ వర్గాలు తీవ్ర ఆందోళనలకు దిగుతాయి అని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు నల్లమల్ల బిడ్డ



**అమ్రాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలంలోని బీకే తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల వరప్రసాద్ వాలీబాల్ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా కలెక్టర్ సంతోష్, జెజ్జీఏఫ్ సెక్రటరీ కలిసి ఎంపికైన క్రీడాకారుని సన్మానించారు. మారుమూల గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ బాలస్వామి, కోచ్ శివకుమార్, పీడీ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర బంద్‌కు సిపిఐ మద్దతు




**నాగర్‌కర్నూలు, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈనెల 18న జరగనున్న రాష్ట్ర బంద్‌కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలకు నిరసనగా బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ తెలిపారు. బిల్లుపై అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీజేపీ నేతలు కేంద్రానికి వెళ్లిన తర్వాత వైఖరి మార్చడం బాధాకరమన్నారు. బీసీలకు మరోసారి అన్యాయం జరగకుండా, రిజర్వేషన్ సాధనకై జరిగే ప్రతి ఉద్యమంలో సిపిఐ ముందుంటుందని స్పష్టం చేశారు. బంద్‌లో బీసీ సంఘాల జేఏసీ, ఇతర ప్రజా సంఘాలతో కలిసి సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొంటాయని తెలిపారు.

# పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమం



**తలకొండపల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్జాల సెక్టార్ పరిధిలోని రాంపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తిరుమల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అంశాలపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్నం, అక్షరాభ్యాసం కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు భిక్షపతి, పావని, పద్మ, లక్ష్మి, ఏఎన్ఎం రేవతి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుల ఎంపికపై కాంగ్రెస్ సమావేశం



**బహదూర్‌పల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏఐసీసీ అబ్సర్వర్ డా. అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్సర్వర్ సింగాపురం ఇందిరా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి అభిప్రాయాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని హనుమంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతిరెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి, అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద మరణం హత్యగా నిర్ధారణ

- ఆరుగురు అరెస్టు




**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన అనుమానాస్పద మరణం కేసు, విస్తృత దర్యాప్తులో హత్యగా నిర్ధారించబడింది. మృతుడు కత్తి సురేష్ (36), ప్రైవేట్ డ్రైవర్. ఈ హత్యకు భార్య మౌనికతో పాటు మరో ఐదుగురు కలిసి కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. సురేష్‌ను మత్తు మందులు కలిపిన మద్యం ఇచ్చి అపస్మార స్థితిలోకి నెట్టి, చీరతో ఉరివేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితులుగా మౌనిక, అరిగే శ్రీజ, శివకృష్ణ, అజయ్, వేముల రాధ అలియాస్ నల్ల సంధ్య, నల్ల దేవదాస్‌లను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కేసు ఛేదనలో కీలక ఆధారాలు సేకరించిన పోలీస్ బృందాన్ని కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రశంసించారు.

# బీసీలను మోసం చేస్తున్న బీజేపీ - సిపిఎం



**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విమర్శించారు. బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా కాలయాపన చేయడం బాధాకరమన్నారు. జీ.ఓ 9 ద్వారా అమలు ప్రయత్నం విఫలమవడం, హైకోర్టు స్టే, సుప్రీంకోర్టులో నిరాశ బలహీనవర్గాలను నిరుత్సాహపరిచిందని తెలిపారు. బీసీ వర్గాలు బీజేపీని గ్రామ గ్రామాన అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని, కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, బీమా సాహెబ్, సుంకరి సంపత్, రమేష్, శీలం అశోక్, నరేష్ పటేల్, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బంద్‌కు సిపిఐ మద్దతు



**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ 9 ద్వారా రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకున్నప్పటికీ, గవర్నర్ ఆమోదం లేక, కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన వైఖరి లేకుండా బీసీలకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఐక్యంగా ఉద్యమించి రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలని, 18న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# గాలికంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ



**పెద్దపల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ పశువ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిట్టూరు గ్రామంలో పాడిపశువులకు ఉచిత గాలికంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గురువారం ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పశు వైద్య శాఖ అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికుడికి న్యాయం చేసిన రవి



**మేడ్చల్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కలకల్ ఇండస్ట్రీ ఏరియాలోని ఎంపిఎల్ స్టీల్ కంపెనీలో క్రేన్ డ్రైవర్‌గా పనిచేసిన బాచి అనే కార్మికుడికి ఆగస్టు నెల వేతనం ?24,000 ఇవ్వకపోవడంతో బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి చర్యతో న్యాయం జరిగింది. బాచి ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన రవి, కంపెనీ యాజమాన్యంతో చర్చించి పూర్తి వేతనం ఇప్పించారు. కార్మికుడు బాచి, తనకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు




**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై, దీపావళి పండుగ విశిష్టతను వివరించారు. శ్రీ మహాలక్ష్మి విగ్రహానికి పూజ నిర్వహించి, విద్యార్థులు నరకాసుర వధ నాటిక, నృత్యాలు ప్రదర్శించారు. బాణాసంచా వల్ల కలిగే కాలుష్యాన్ని నివారించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్‌కు ఏఐవైఎఫ్ మద్దతు




**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు బిసి జెఏసి తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నెల 18న జరిగే బంద్‌లో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొంటామని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తోందని ఆరోపించారు. శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడం, హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయినట్లు వివరించారు. బీసీల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో సామాజిక ఉద్యమం అవసరమని సూచించారు. సమావేశంలో నగర కార్యదర్శి చెంచాల మురళి, మాడిశెట్టి అరవింద్, శ్రవణ్ రాజ్, సమన్, మనోహర్, కసిరెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆటో జాగృతి జిల్లా అధ్యక్షుడిగా గంపాల సురేష్ నియామకం



**హుస్నాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ జాగృతి సిద్ధిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన గంపాల సురేష్‌ను నియమించినట్లు గురువారం తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సురేష్, రూప్ సింగ్‌తో కలిసి జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలసి పండ్ల బోకెను అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. త్వరలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హుస్నాబాద్ నియోజకవర్గానికి రానున్నారని తెలిపారు. ఆమెను కలిసి ధన్యవాదాలు తెలిపిన వారిలో హుస్నాబాద్ జాగృతి నాయకులు లకవత్ వెంకటేష్ నాయక్, అడుగంట్ల మొగిలి తదితరులు ఉన్నారు.

# స్వదేశీ భావన - స్వాభిమానం, స్వయం సమృద్ధి పథం







భారత చరిత్రలో స్వదేశీ ఉద్యమం ఒక ప్రఖ్యాత అధ్యాయం.
దేశప్రేమను ఆర్థిక స్వావలంబనతో మిళితం చేసిన ఈ ఉద్యమం, భారతీయుల ఆత్మగౌరవాన్ని మేల్కొల్పింది.
“మన దేశం - మన ఉత్పత్తులు” అనే భావజాలం ప్రజలలో కొత్త చైతన్యాన్ని నింపింది.

**ఉద్యమ ఆరంభం - జాతీయ చైతన్యానికి పునాది**

1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను ప్రకటించినప్పుడు దేశం ఉవ్వెత్తున లేచింది.
ఆ సమయంలో “విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహం” అనే నినాదం జాతీయ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచింది.
బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్ వంటి నాయకులు స్వదేశీ దీపాన్ని వెలిగించి స్వాతంత్ర్య దీక్షకు దారితీశారు.

**ఖాదీ - జాతీయ గర్వ చిహ్నం**

మహాత్మా గాంధీ స్వదేశీ భావనను ప్రజా చైతన్యంగా మార్చారు.
“ఖాదీ ధరించండి, స్వదేశీని ప్రోత్సహించండి” అనే సందేశంతో ప్రతి భారతీయుడి మనసులో స్వాభిమానం నాటారు.
ఖాదీ, హస్తకళలు, చేతిపనులు - ఇవన్నీ భారతీయ సంస్కృతికి ప్రతీకలుగా మారాయి.
“దేశీయత అంటే కేవలం ఉత్పత్తి కాదు అది మన గౌరవం, మన ఆత్మ విశ్వాసం”

**ఆర్థిక స్వావలంబనకు బాట**

స్వదేశీ ఉద్యమం దేశ ఆర్థిక నిర్మాణాన్ని పూర్తిగా మలిచింది.
గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సూక్ష్మ పరిశ్రమలు పుట్టుకొచ్చాయి.
రైతులు, కార్మికులు, కళాకారులుఅందరికీ ఉపాధి అవకాశాలు పెరిగాయి.
చేతిపని, చేనేత, హస్తకళలు పునర్జన్మ పొంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడింది.

**సామాజిక ఐక్యతకు చిహ్నం**

స్వదేశీ కేవలం ఆర్థిక ఉద్యమం కాదుబీ అది సామాజిక ఐక్యతకు ప్రతీక.
గ్రామీణులు, పట్టణవాసులు, విద్యావంతులు, కార్మికులుఅందరూ ఒకే లక్ష్యంతో కలిసినారు.
వర్గ, మత, ప్రాంతీయ తేడాలను పక్కన పెట్టి దేశభక్తి జెండా కింద ఏకం అయ్యారు.
“స్వదేశీ ఒక్క మాట.. కానీ దేశాన్ని ఒకే కుటుంబంగా మలచిన శక్తి!”

**సాంస్కృతిక పునరుజ్జీవనం**

స్వదేశీ ఉద్యమం భారతీయ కళల, సాహిత్యాల పునరుజ్జీవనానికి కూడా దోహదపడింది.
దేశీయ సాంప్రదాయాలు, భాషలు, కళలు కొత్త ఊపును పొందాయి.
దేశీయతలోని సౌందర్యాన్ని సాహిత్యం ప్రతిబింబించింది.

**ఆధునిక కాలంలో స్వదేశీ పునరుజ్జీవనం**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ “మేక్ ఇన్ ఇండియా”, “వోకల్ ఫర్ లోకల్” నినాదాలతో స్వదేశీ ఉద్యమానికి కొత్త ఊపునిచ్చారు.
వినాయక చవితి వంటి పండగల్లో దేశీయ విగ్రహాలు, స్థానిక ఉత్పత్తులను వినియోగించాలని ప్రజలు స్వయంగా ముందుకు వస్తున్నారు.
దీంతో భారత పారిశ్రామిక రంగం పునరుజ్జీవన దిశగా సాగుతోంది.
“స్వదేశీ అంటే కేవలం ఉత్పత్తి కాదు… అది దేశభక్తి ప్రదర్శన!”

**గ్లోబల్ పోటీకి దేశీ సమాధానం**

ప్రపంచీకరణ యుగంలో విదేశీ ఉత్పత్తుల ప్రభావం పెరిగినా, భారత ప్రజలు మళ్లీ స్వదేశీ వైపు మొగ్గుతున్నారు.
దేశీయ ఉత్పత్తులపై ఆధారం పెరగడం వలన భారత ఆర్థిక వ్యవస్థ స్థిరపడుతోంది.
చైనా, అమెరికా వస్తువులకు ప్రత్యామ్నాయం గా “మేడ్ ఇన్ ఇండియా” అనే ముద్ర ప్రజల గర్వ కారణమవుతోంది.
స్వదేశీ ఉద్యమం భారత జాతి స్వాభిమానానికి ప్రతిబింబం.
ఇది కేవలం ఆర్థిక మార్పు కాదుమనసులోని గౌరవ భావనకు పునరుజ్జీవనం.
స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా మనం ఆర్థికంగా బలపడతాం, సామాజికంగా ఐక్యమవుతాం, సంస్కృతిగా వికసిస్తాం.
“స్వదేశీ - స్వాభిమానం - స్వయం సమృద్ధి”
ఇవే భారత గర్వానికి మూడు అక్షరాలు, భవిష్యత్తు బాటను చూపించే మూడు దీపాలు.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్
సామాజిక కార్యకర్త



## బీసీ రిజర్వేషన్ల బంద్‌కు మద్దతు ప్రకటించిన హుస్నాబాద్ జేఏసీ

**హుస్నాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా ఈనెల 18న బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ, ఎం.ఆర్.పి.ఎస్., తెలంగాణ అంబేద్కర్ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. బీసీలకు సామాజిక న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ను చట్టబద్ధంగా అమలు చేయాలని పత్రికా సమావేశంలో నాయకులు పేర్కొన్నారు.బీసీల జనాభా 56 శాతం ఉన్నప్పటికీ, 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం బాధాకరమని అన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్




రిజర్వేషన్ కల్పించినప్పుడు, మెజారిటీ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం పాటించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని, ఇందుకు పోరాటమే మార్గమని జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని బహుజన వర్గాలు బంద్‌ను విజయవంతం చేయడంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ కోఆర్డినేటర్లు ద్యాగల సారయ్య, మేకల వీరన్న యాదవ్, ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర నాయకులు మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు కండె సుధాకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లింగారెడ్డి, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, వేముల జగదీశ్, తాళ్లపల్లి ప్రభాకర్, ఆశీర్వాదం, దండి లక్ష్మి, గంపల శ్రీనివాస్, బూర వెంకన్న, మెతుకు కొమురయ్య, దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ బాకీ కార్డు నాటకం హాస్యాస్పదం: మంత్రి అడ్లూరి

**ధర్మపురి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని, ఇప్పుడు ‘బాకీ కార్డు’ పేరుతో ప్రజలను మోసం చేయడం హాస్యాస్పదమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమైతే తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రజలే ఈసారి నిజమైన బాకీ తీర్చే తీర్పు ఇస్తారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి కాకుండా ప్రచారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, ప్రజల పన్నులతో పార్టీ నడిపారని మండిపడ్డారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై నెలల్లో హామీలను దశలవారీగా అమలు చేస్తోందని,



ప్రజల విశ్వాసమే తమ బలమని పేర్కొన్నారు. ధర్మపురిలో డిగ్రీ కళాశాల, బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాలలు, ఇంటిగ్రేటెడ్ విద్యా సముదాయం, సీవరేజ్ ప్లాంట్ వంటి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను చారిత్రకంగా నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

## వరిధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు - కలెక్టర్



**సిద్దిపేట, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖరీఫ్ 2025-26 సీజన్‌లో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగేందుకు మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, సివిల్ సప్లై, డిఆర్డిఓ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు అంచనా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 239 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, తేమ శాతం తనిఖీ చేసి గన్ని లలో నింపి మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీతో అగ్రిమెంట్ చేసుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం చేయకుండా, ఆన్లైన్ ఎంట్రీ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. లేబర్ కొరత లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ధాన్యం మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ తనూజ, డిఎం సిఎస్ ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, డిటిఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అదే రోజు హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలుర) ను కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. విద్యార్థి వివేక్ మృతి ఘటనపై విచారం వ్యక్తం చేసి, వివరాలు తెలుసుకున్నారు. ప్రాంగణంలో సిసి కెమెరాలు పనిచేయాలన్నా, రాత్రి విధుల్లో అధ్యాపకులు శ్రద్ధ వహించాలన్నా, విద్యార్థులకు క్రమశిక్షణ అలవాట్లు అలవరచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భనలో ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం

### - జాతర ఏర్పాట్లపై సమీక్ష



**భూపాలపల్లి, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి అంబేద్కర్ స్టేడియంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జి.ఎస్.ఆర్) హాజరై జ్యోతి ప్రజ్వలన, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ క్రీడలో పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సహనం పెంపొందించేందుకు క్రీడలు ఉపయుక్తమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు, గ్రంథాలయ ఛైర్మన్ కోటా రాజబాబు తదితరులు పాల్గొన్నారు. అదే రోజు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో, నవంబర్ 4 -6 తేదీల్లో రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరగనున్న బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఏర్పాట్లపై చర్చ జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ ముఖ్య అతిథిగా హాజరై, భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్‌టీసీ, విద్యుత్, వైద్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో అనధికార నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగరంలోని మదీనా కాంప్లెక్స్ సమీపంలో ఉన్న మునిసిపల్ ఓల్డ్ గెస్ట్ హౌస్‌లో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణ పనులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త మీర్జా అస్మత్ అలీ బెగ్ నగర పాలక సంస్థ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, పాత భవనంలో మునిసిపల్ అనుమతి లేకుండానే నిర్మాణ ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇది తెలంగాణ మునిసిపాలిటీస్ చట్టం -2019లోని సెక్షన్ 174కు విరుద్ధమని తెలిపారు. చట్టం ప్రకారం ఏ నిర్మాణమైనా



మునిసిపల్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ నిర్మాణం పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు విన్నవించారు. ఫిర్యాదుతో పాటు సంబంధిత ఫోటోలు కూడా సమర్పించినట్లు తెలిపారు. నగర పాలక సంస్థ ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ‘మెటా ఫండ్’ మోసం

## ప్రధాన నిందితుడు అరెస్ట్




**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆన్‌లైన్‌లో ‘మెటా ఫండ్’ పేరుతో నకిలీ కాయిన్ యాప్‌ను రూపొందించి, అధిక లాభాల ఆశ చూపుతూ ప్రజల నుంచి రూ. 25 కోట్ల నుంచి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసిన మోసకారుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మల్కాజ్‌గిరి (హైదరాబాద్)కు చెందిన వరాల లోకేశ్వర్‌రావు (32) అనే వ్యక్తి ఈ మోసానికి ప్రధాన నిందితుడిగా గుర్తించబడ్డాడు. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు. ‘మెటా ఫండ్’ పేరుతో నకిలీ యాప్‌ను రూపొందించి, రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడింతల లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికారు. బాధితులను ఆకర్షించేందుకు రిసార్ట్‌లు, గోవా, విదేశీ పర్యటనలు వంటి ప్రలోభాలు చూపించారు. నగదు రూపంలో డబ్బు తీసుకుని, ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లు కేటాయించారు. యాప్‌లో డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా వ్యవస్థను రూపొందించి, చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుంచి తొలగించి ప్రజలను మోసం చేశారు. ఈ మోసంపై కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్–II టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు లోకేశ్వర్‌రావును నిన్న రాత్రి ఎల్.యం.డి. అలుగునూరు వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, బిఎండబ్ల్యూ కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సవాలుగా తీసుకుని ఛేదించిన పోలీసు బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద యాప్‌లు, పెట్టుబడి పథకాలపై నమ్మకంతో డబ్బు పెట్టొద్దని కమిషనర్ సూచించారు. మోసాలకు గురైనట్లయితే వెంటనే డయల్ 100 లేదా 1930 (సైబర్ హెల్ప్‌లైన్) కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోలీసులకు కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ శిక్షణ



**కరీంనగర్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు అవసరమైన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసిటేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ పేర్కొన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు నిర్వహిస్తున్న సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం అస్త్ర కన్వెన్షన్ కేంద్రంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సమాజంలో ‘ఫస్ట్ రెస్పాండర్’గా పోలీసులు ప్రజలకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉంటారని, ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ అధికారులు వేగంగా స్పందించి సీపీఆర్ చేయగలిగితే ప్రాణాలను రక్షించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇటీవల వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు సంభవిస్తున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు సైతం సీపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను ఇతరులకు, కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. పోలీసు శాఖ తరపున కమీషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు రెండు చొప్పున డెమో బొమ్మలను కొనుగోలు చేసి, సిబ్బంది రెగ్యులర్ ప్రాక్టీస్ కోసం అందజేస్తామని ప్రకటించారు. శిక్షణలో భాగంగా వైద్యులు సీపీఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని చర్యలపై డెమో ద్వారా వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అదనపు డీసీపీ వెంకటరమణ, భీం రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో



**హుస్నాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లెలగడ్డ గురుకుల పాఠశాలలో విద్యార్థి వివేక్ అనుమానాస్పద మృతిపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు, దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వివేక్ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, వివేక్ కుటుంబ సభ్యులు, పలువురు కుల బాంధవులు పాల్గొన్నారు.

# 18న బీసీ బంద్ విజయవంతం చేయాలి




**కడ్తాల్, అక్టోబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** ఈ నెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బంద్ ఫర్ జస్టిస్ కి పూర్తి మద్దతు తెలియజేస్తూ, బంధు కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి (మాస్) పాత్ర ప్రముఖంగా ఉంటుందని బీసీ సంఘము మండల నాయకుడు ఎల్. సత్యం గౌడ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో బీసీ బంద్ విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘము నాయకులు నారాయణగౌడ్, ధనరాజ్, నర్సింహా, మల్లేష్, రాములు, సురేష్, ప్రేమ చారి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవో నూతన కార్యవర్గం



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
టీఎన్జీవో యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను ఐడిఓసిలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కార్యదర్శి ఎండి. షర్ఫుద్దీన్, కోశాధికారి వై. బాలరాజు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన సదస్సు







**వరంగల్, అక్టోబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇండియన్ సోషల్ ఇనిస్ట్యూట్ బెంగళూరు వారి సహాయ సహకారాలతో లోడి సాంఘిక సేవా సంస్థ, ఎఫ్ఎంఎం సొసైటీ, సిరి సొసైటీ రికార్డ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లోడీ సాంఘిక సేవా సంస్థ ఫాతిమా నగర్ ప్రధాన కార్యాలయం నందు పంచాయతీ రాజ్ చట్టంపై ఇండియన్ సోషల్ ఇనిస్ట్యూట్ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్ ఈ కరుణారావు అధ్యక్షతన మూడు రోజులపాటు యువతి,యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ మధు, ప్రముఖ న్యాయవాది డా.గోపికా రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ యువతి యువకులకు పంచాయతీ రాజ్ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు,విధివిధానాలు, అధికారుల బాధ్యతలు రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ గురించి వారికి క్లుప్తంగా వివరించారు. గ్రామసభ,వార్డు సభ అంటే ఏమిటి..? ఫిర్యాదులు, ప్రజాసమస్యలు, సోషల్ ఆడిట్ పై అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది డాక్టర్ గోపిక రాణి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టంలోని మహిళల ప్రాధాన్యత, వారి రిజర్వేషన్, మరియు వారి బాధ్యతలను వివరించారు. ప్రస్తుతం సమాజం బాగుకోసం గ్రామ పరిధిలో మహిళలు ముందు వరుసలో ఉండాలన్నారు. లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు పంచాయతీరాజ్ చట్టంపై తెలుసుకున్న విధి విధానాలు, విషయాలను యువతి యువకులు మీ మీ గ్రామాలలోని యువతి యువకులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత మీపై ఉందన్నారు. లోడి సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతీ యువకుల పైనే ఉందని, సమాజంలో మీరు గొప్ప నాయకులుగా ఎదగాలని సూచించారు. మూడు రోజులపాటు యువతి యువకులను ఎంతో చైతన్యపరిచిన కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్ లను న్యాయవాది ఈ కరుణారావు అభినందించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

**వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం : మాదిరి ప్రిథ్వీరాజ్**



**అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్‌చెరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం నిర్వహించిన ఫీల్డ్ ట్రిప్ లో విద్యార్థులు సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పటాన్చెరు పట్టణంలోని జె.పి ఫార్మ్స్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రిథ్వీరాజ్ సమక్షంలో, విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల పెంపకం విధానాల గురించి వివరణాత్మకంగా తెలియజేయడం జరిగింది. చిన్నారులు స్వయంగా పంట పొలాలను సందర్శించి, వరి పంట, కూరగాయ పంటలు, కొబ్బరి చెట్లు, టేకు చెట్లు, జామ చెట్లు, మామిడి చెట్లు, ఉసిరికాయ, నిమ్మకాయ, మునక్కాయ, పాలకూర, తమలపాకు మొదలగునవి సేంద్రియ పంటలు ఎలా పండుతాయో నేర్చుకున్నారు ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ పిల్లల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడమే కాకుండా, సుస్థిర వ్యవసాయం వైపు కొత్త తరం దృష్టిని మలుస్తాయని ప్రిథ్వీరాజ్ అన్నారు.

# సచివాలయ ఉద్యోగుల ఆగ్రహం

**ఆందోళనకు రంగం సిద్ధం**



**హైదరాబాద్, అక్టోబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హెచ్‌వోడీలకు చెందిన సీనియర్ అసిస్టెంట్లు, సూపరిండెంట్లకు సచివాలయంలో ప్రవేశం కల్పించే ప్రక్రియను జిఎడి శాఖకు చెందిన ఓ సెక్రటరీ ఏకపక్షంగా ప్రారంభించడాన్ని సచివాలయ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. సచివాలయ ఉద్యోగుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోకుండా, బయట సంఘాల ఒత్తిడికి లోనై నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. 12.5 కోటా విషయంలో టీఎన్జీవో, సచివాలయ సంఘాల మధ్య నెలలుగా చర్చలు కొనసాగుతున్నాయి. గతంలో 12.5 కోటాలో వచ్చిన సీనియర్ అసిస్టెంట్లు ప్రస్తుతం విభాగాధికారులుగా పనిచేస్తున్నారని, పై క్యాడర్లలో ప్రమోషన్లు పొందారని సచివాలయ సంఘం పేర్కొంది. ఈ నేపథ్యంలో సూపరిండెంట్లకు ప్రవేశం కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ, సదరు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని సిఎస్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ అంశంపై సచివాలయ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని సమాచారం.




# ఓటీటీలోకి వచ్చేసిన హాలీవుడ్ మూవీ ‘ఫైనల్ డెస్టినేషన్’

హాలీవుడ్ హర్రర్ ఫిల్మ్ ‘ఫైనల్ డెస్టినేషన్ – బ్లడ్‌లైన్స్’ తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం నేటినుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఇండియాలో మంచి వసూళ్లను రాబట్టింది. తొలిరోజే ఏకంగా రూ. 5.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. దీంతో ఇండియాలో హాలీవుడ్ హర్రర్ సినిమాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. ఈ చిత్రానికి ఆడమ్ స్టెయిన్ & జాక్ లిపోవ్స్కి సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. బుసిక్ లోరి ఎవాన్స్ టేలర్ స్క్రీన్ ప్లే అందించారు. కైట్లిన్ శాంటా జువానా, టెయో బ్రియోన్స్, రిచర్డ్ హార్మన్, ఓవెన్ పాట్రిక్ జాయ్నర్, అన్నా లోరే ముఖ్య పాత్రల్లో నటించారు.మరోవైపు ఇండియాలో ‘ఫైనల్ డెస్టినేషన్’ సిరీస్‌కు మంచి క్రేజ్ ఉన్నప్పటికీ, గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. 2011లో విడుదలైన ‘ఫైనల్ డెస్టినేషన్ 5’ ఇండియాలో కేవలం రూ. 7.65 కోట్లు మాత్రమే వసూలు చేసింది.



# కీర్తి సురేష్ అందం వెనక రహస్యం ఇదే..

## స్లిమ్ గా ఉండేందుకు ఏం చేస్తుందంటే..


సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇందులో ఆమె నటనకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.కొన్ని రోజులుగా హిందీలో సినిమాలు చేస్తున్నప్పటికీ .. అక్కడ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పుడు ఈ బ్యూటీ నార్త్ లో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. చాలా కాలం తర్వాత తెలుగు మరో ప్రాజెక్ట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ అమ్మడు విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్ధన్ చిత్రంలో నటిస్తుంది.ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించిన కీర్తి.. తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే ఆమె లుక్ సైతం మారిపోయింది. ఒకప్పుడు బొద్దుగా ఉన్న ఈ వయ్యారి.. ఇప్పుడు సన్నజాజి తీగల మారిపోయింది. తాజాగా తన ఫిట్నెస్, బ్యూటీ వెనుక సీక్రెట్ రివీల్ చేసింది. రోజూ ఎన్నో రకాల వ్యాయమాలు చేస్తానని చెప్పుకొచ్చింది.తాను కార్డియో వ్యాయమం చేసి త్వరగా బరువు తగ్గినట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కార్డియోవాస్కులర్ వ్యాయామం అనేది.. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడమే అని.. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడించింది.నిపుణుల శిక్షణ లేకుండా ఈ కార్డియో వ్యాయమలు చేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందట. అలాగే ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకున్నానని చెప్పుకొచ్చింది. రోజూకు 150 నిమిషాల పాటు మోడరేట్, ఇంటెన్సిటీ కార్డియో చేయడం వల్ల సులభంగా బరువు తగ్గినట్లు తెలిపింది.




# పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్

## దర్శకుడు బుచ్చిబాబు సానా

రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.





## రశ్మిక మైసా సంగీత దర్శకుడుగా జేక్స్ బిజోయ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్–ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై–ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.

## బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ‘ధురంధర్’ టైటిల్ సాంగ్ విడుదల




బాలీవుడ్ స్టార్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ధురంధర్’ . ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ‘ఉరి: ది సర్జికల్ స్ట్రైక్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమా నుంచి మోస్ట్ అవైటెడ్ ‘ధురంధర్’ టైటిల్ సాంగ్ ‘జోగి’ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ‘నా దిల్ డే పర్దేసీ ను’ అంటూ సాగిన ఈ పాట పంజాబీ బీట్స్‌తో ప్రేక్షకులను అలరిస్తుంది.ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు సారా అర్జున్ కథానాయికగా నటిస్తుండగా.. సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జ్యోతి దేశ్‌పాండే (జియో స్టూడియోస్), అలాగే లోకేష్ ధర్ మరియు ఆదిత్య ధర్ (బి62 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.